# సమాధానపరచువారు

## Peacemakers

*సమాధానపరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు.మత్తయి 5:9.*

## ఉపోద్ఘాతం

సమాధానపరచువారు, ఎయిరెనొపొయిస్ *(eirenopois)*: ఇది రెండు పదాలు ఉన్న మాట; (ఎ) పొయియొఓ (poieo) - తయారుచేయుట. (బి) ఎయిరెనె (eirene) - సమాధానము. మనుష్యులు, దేశాలు మరియు సంఘాల మధ్య సంతోషకరమైన సంబంధము అని అర్థం. తొందరపాటు నుండి విడుదల; దేవుడు మానవుడు మధ్య సంతోషకరమైన సంబంధం; విశ్రాంతి మరియు తృప్తి అను భావన వలన వచ్చే ప్రతిఫలం.

అనబడుట(పిలువబడుట), కాలేఓ *(Kaleo)*: వ్యక్తిగత లక్ష్యంతో పిలచుట, ఆహ్వానించుట, చేర్చుట, ప్రత్యేకంగా విమోచనము యొక్క ఆశీర్వాదాలలో పాలిభాగస్తులగుటకు దైవిక పిలుపు. పేరుపెట్టి పిలవటం, ఒక పేరును ఇవ్వటం.

కుమారులు, హుయియోస్ *(huios)*: ప్రాథమికంగా ఈ పదం తల్లిదండ్రులకు వారి సంతానం యొక్క సంబంధాన్ని సూచిస్తుంది. మత్తయి 5:9,44,45లలో యేసు ప్రభువు హుయియోస్ అనే పదాన్ని చాలా ప్రత్యేకమైన భావంతో ఉపయోగించాడు. శిష్యులు దేవుని బిడ్డలుగా మారటానికి కాదు, కాని బిడ్డలుగా ఉంటూనే వారి గుణంలో వాస్తవాన్ని కనుపరచటానికి వారు ఈ విషయాలను చేయాల్సిన వారైయున్నారు.

దేవుడు, థియోస్ *(theos)*: గ్రీకులు ఒకే దేవుణ్ని లేదా దైవత్వాన్ని సూచించటానికి ఈ పదాన్ని వాడేవారు, అయితే ఒకే ఒక్క సత్యవంతుడైన దేవుణ్ని సూచించటానికి యూదులు కూడా ఈ పదాన్ని వాడారు.

సమాధానం అనేది దేవుడు మానవుడు మధ్య గల సంతోషకరమైన సంబంధం (రోమా 5:1). ఇది ప్రజల మధ్యలో ఉన్న అట్టి సంబంధాన్ని కూడా వివరిస్తుంది. అంతకు ముందు ఉనికిలో లేని సంతోషకరమైన సంబంధాన్ని తీసుకువచ్చి దానిని కొనసాగేటట్లు చేయగలవాడే సమాధానపరచువాడు. సమాధాన పరచువారు సమాధాన సంబంధాన్ని తెచ్చి ఈ పరిస్థితి కొనసాగబడుటకు కారణమవుతారు.

నేటి మన లోకానికి ప్రతి సమయంలోను ఈ విధమైన గుణం కలిగిన ప్రజలు అనేక మంది అవసరమై వుంది. లోకాన్ని యుద్ధాల నుండి దూరంగా ఉంచటానికి లేదా కాపాడటానికి ఈ ప్రజలు ప్రభుత్వాలకు అధికారులైయుండాల్సిన అవసరత ఉంది. ఎప్పుడూ జరుగుతుంది ఏమిటంటే సమాధానపరిచే బహు కొద్ది మంది సరైన స్థలాలలో మరియు దేశాలలో ఉండి బాధ్యతలను నెరవేరుస్తున్నారు. ప్రభుత్వం యొక్క ప్రతి స్థాయిలోను మరియు సామాజిక జీవితంలోని ప్రతి దశలోను సమాధానపరచేవారు కావాలి. స్కూలు దగ్గర ఆట స్థలాలలోను అదే విధంగా ఇంటిలో సహోదర, సహోదరీల మధ్యలోను అలాంటివారు ఉండాలి. సమాధానకరమైన గృహం కలిగియుండాలంటే తండ్రులు మరియు తల్లులు తప్పక సమాధానపరచేవారై యుండాలి. మనం గనుక సమాధానపరచువారం కానట్లయితే మనం ఇబ్బంది పెట్టువారమైయున్నాం అనేది నిజం కావచ్చు. సమాధానపరచలేని సంఘ సభ్యులు మరియు దీని చేత వారి సమస్యను జయించటానికి ఇష్టపడని సంఘ సభ్యులు సంఘ సహవాసం నుండి తప్పక తొలగించబడాలి (రోమా 16:17,18; ఫిలిప్పీ. 3:2; తీతు. 3:9-11; 2 యోహాను 7-11). మనతో మనమే సమాధానం కలిగియుండకపోతే సమాధానపరచువారంగా మనం అర్హత పొందలేము అనేది స్పష్టంగా అర్థమవుతుంది.

సమాధానపరచువారు దేవుని కుమారులనబడతారని యేసు చెప్పాడు. మారుమనస్సు పొందటాన్ని బట్టి ఎవరైనా సరే దేవుని కుమారునిగా అవ్వగలరు. ఆయనను పొందే వారికందరికీ యేసు ఈ హక్కును ఇచ్చాడు.

> *తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవునివలన పుట్టిన వారే గాని, రక్తమువలననైనను శరీరేచ్ఛవలననైనను మానుషేచ్ఛవలననైనను పుట్టినవారు కారు.*
>
> *యోహాను 1:12,13.*

మనం మారుమనస్సు పొందిన వెంటనే దేవుని కుమారులమై యున్నాం; అయిననూ, సమాధానపరచువారంగా మనం మారిన తర్వాతే దేవుని కుమారులమని పిలవబడతాం. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు యొక్క గుణాన్ని ప్రజలు మనలోనే గుర్తిస్తారు. యేసు నిజంగా సమాధానపరచు వాడైయున్నాడు. యూదులు -అన్యులు మధ్యలో మరియు బంధింపబడినవారు -విడుదల పొందినవారు మధ్యలో మాత్రమే ఆయన సమాధానాన్ని తీసుకు రాలేదు, కాని వారి మధ్యను సమాధానాన్ని తెచ్చి దేవుడు -మానవుడు మధ్య కూడా సమాధానాన్ని తెచ్చాడు. దేవుని కుమారుడైన యేసు, సమాధానపరచువారందరిలోను గొప్పవాడు; కాబట్టి, సమాధానపరచు వారందరూ దేవుని కుమారులనబడతారు.

సమాధానపరచువారిలో యేసు గొప్పవాడిగా ఎలా అర్హత పొందాడు? ఆయన్ని సమాధానపరిచేవానిగా చేసిన గుణాలు ఏమిటి? పౌలు వ్రాసిన ఫిలిప్పీ పత్రికలో చాలా ప్రసిద్ధి చెందిన మాట ఒకటి ఉంది.

*ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. ఫిలిప్పీ. 2:6,7*

యేసు స్వార్థపరుడుకాదు. ఆయన ఒక వేళ స్వార్థపరుడైయుంటే, దేవుడు - మానవుడు మధ్య ఆయన సమాధానం తీసుకొని వచ్చేవాడు కాదు. ప్రజలు అంగీకరించగల స్వార్థపూరితమైన అవకాశాలను కలిగించటం చేత యేసు గుణంలో లోపాన్ని చూడాలని సాతాను ప్రయత్నించాడు (మత్తయి 4:8, 9). యేసు భూమి మీద ఉండియున్నప్పుడు దేవునితో సమానంగా ఉండటానికి తనను తాను స్థాపించుకోవడానికి ప్రయత్నించి ఉంటే, లోక పాపాల కోసం ఆయన సిలువ యొద్దకు వెళ్లేవాడు కాదు. స్వార్థపూరిత ప్రజలు వారికేదైనా లాభం ఉంటేనే తప్ప ఇతరులకు ఏ మాత్రం సహాయపడరు లేదా ఇతరులకు సేవ చేయరు.

*మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. ఫిలిప్పీ. 2:8.*

## పాఠం

సమాధానాన్ని, కొన్ని ఇతర గుణాల వలె యేసు ప్రస్తావించాడు. సమాధానాన్ని తరచూ వ్యతిరేకార్థంగా చాలామంది అర్థం చేసుకుంటారు. ఉదాహరణకు, సమాధానం అంటే పోరాటం లేకపోవటమే అని కొంతమంది ప్రజల మనస్సులలో ఉంది. "సమాధానంలో విశ్రాంతి" (Rest in Peace) అని సమాధిపై వ్రాయబడే వ్రాత పడిన కష్టాల యొక్క చేసిన యత్నాల ముగింపును సూచిస్తుంది. అయిననూ, "సమాధానపరచువారు ధన్యులు" అని యేసు చెప్పినప్పుడు ఇలాంటి ఆలోచన ఆయన మనస్సులో లేదు. ఆయన వైఖరులను గూర్చి మాట్లాడుతున్నాడు. హృదయంలోని ఆంతరంగిక వైఖరులను గూర్చి ఆయన మాట్లాడుతున్నాడు.

యేసు గెత్సెమనెకు వెళ్లకమునుపు మరియు ఆయన మరణం తర్వాత తన శిష్యులతో ఆయన ఇలా అన్నాడు, "శాంతి (సమాధానము) మీకనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను." యోహాను 14:27. ఈ సమయం నొద్ద తనకు ముందున్న హింసను మరియు మరణాన్ని గూర్చి ఆయనకు తెలుసు. అలాగే ఆయన శిష్యులు ఎదుర్కొనే శ్రమలు, శోధనలను గూర్చియు ఆయనకు తెలుసు (యోహాను 16:3). బయటికి కనిపించే సమాధానాన్ని ఆయన వారికి ఆ సమయంలో వాగ్దానం చేయలేదు. ఈయన మాట్లాడిన సమాధానం బయట ఉన్న పరిస్థితులకు సంబంధించిన సమాధానం కాదు. అలాగే "మీ హృదయములను కలవరపడనియ్యకుడి" అని కూడా యేసు చెప్పాడు. ఈ రకమైన సమాధానము పోరాటాన్ని తగ్గించదు, కాని మన "అంతరంగ స్వభావములను" సవాలు చేసే పోరాటాలను ధైర్యంతో ఎదుర్కొనేలా చేస్తుంది.

ఒక వ్యక్తి సమాధానాన్ని సవాలు చేసే పోరాటాలలో మూడు రకాలున్నాయి. మొదటిగా, ప్రతి వ్యక్తిలో ఉన్న స్వాభావిక కోరికల కోసం తృప్తిని పొందటానికి చేసే పోరాటం. రెండవదిగా, ఒక వ్యక్తికి మరియు తన సమాజానికి మధ్య వచ్చే పోరాటం. మూడవదిగా, సమాజములలో చాలా తీవ్రమైన సామాజిక సమస్యలను నియమించే ఆర్థికమైన మరియు రాజకీయమైన యుద్ధం అనే పోరాటం. అయినా సరే, ఈ మూడు రకాల పోరాటాలు నిజంగా ఒక్కటే మరియు ఒకే విధంగా ఉన్నాయి -అదే అంతరంగ పోరాటం. మన మనస్సాక్షి కలిగిన స్వభావం మరియు మన మనస్సాక్షి లేని స్వభావం మధ్య పోరాట క్రమం ఎప్పుడూ చాలా తీవ్రమైనదిగా ఉంటుంది. వాస్తవంగా ఒక వ్యక్తి యొక్క మనస్సాక్షి కలిగియున్న భాగం చేస్తున్న దాని మధ్య మరియు అలాగే ఆ వ్యక్తి యొక్క మనస్సాక్షి లేని భాగం చేస్తున్న దాని మధ్య పోరాటం ఉండవచ్చు. వ్యక్తిత్వంలో మనస్సాక్షి లేని భాగంలోనే లేదా అసంకల్పిత స్థితిలోనే మన విలువ పద్ధతి ఉంటుంది. వారి విలువ పద్ధతిని గూర్చి ఒక వ్యక్తి మనస్సాక్షితో ఆలోచించక పోవచ్చు, అయినా సరే ఒక నమ్మకమైన క్రైస్తవ ప్రవర్తన చేత అది భంగపరచబడినప్పటికిని విలువ పద్ధతి అనేది నిద్రావస్థలో ఉండదు.

ఈ రకమైన అంతరంగ పోరాటాన్ని తగ్గించుకోవడానికి మనకు దేవుని జ్ఞానం అవసరం. యేసు తన గొప్ప ప్రసంగంలో బోధించిందే దేవుని జ్ఞానమై వుంది.

*మీలో జ్ఞాన వివేకములు గలవాడెవడు? వాడు జ్ఞానముతో కూడిన సాత్వికముగలవాడై, తన యోగ్య ప్రవర్తనవలన తనక్రియలను కనుపరచవలెను. అయితే మీ హృదయ ములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచు కొనిన వారైతే అతిశయపడవద్దు, సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు. ఈ జ్ఞానము పై నుండి దిగివచ్చునది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానమువంటిదియునైయున్నది. ఏలయనగా, మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతి నీచకార్యమును ఉండును. అయితే పైనుండి వచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునైయున్నది. నీతిఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును. యాకోబు 3:13-18.*

స్వార్థపూరితమైన ఆశలు మరియు అసూయతో కూడిన ఆశలు సమాధానానికి శత్రువులు. మరొకనికి చెందిన వాటిని పొందటానికి అసూయతో కూడిన ఆశలు గల వ్యక్తి కొంత మంది చేత జ్ఞానవంతునిగా పరిగణించబడవచ్చేమో, కాని దేవుని జ్ఞానం ప్రకారం మాత్రం అలా పరిగణించ బడడు. స్వార్థపరుడైన వ్యక్తి తనలోను, తన సన్నిహితులలోను మరియు దేశంలోను విభాగాలు

చేయటానికి కారణమవుతాడు. స్వార్థపూరితమైన ఆశలు మరియు అసూయతో కూడిన ఆశలు దేవుని యొద్ద నుండి నేర్చుకున్న వైఖరులు కావు. అవి భూసంబంధమైనవి, సామాన్యమైనవి మరియు దురాత్మపూరితమైనవి. వ్యక్తిత్వంలో గనుక ఈ స్వభావాలు ఉనికిలో ఉంటే అక్రమమును, ప్రతి చెడ్డకార్యమును ప్రతిఫలంగా వస్తాయి. ఈ రకమైన వ్యక్తి ఖచ్చితంగా సంతోషం లేనివాడై ఉంటాడని మనం స్పష్టంగా చూడవచ్చు.

దేవుని నుండి వచ్చే జ్ఞానం మొట్టమొదట పవిత్రమైనది లేదా పరిశుద్ధమైనది మరియు న్యాయమైనది. ఆ తర్వాత అది సమాధానకరమైనది, దేవుడు - మానవుడు మధ్య, ప్రజలు -దేశాలు మధ్య సంతోషకరమైన సంబంధానికి కారణమైయున్నది. దేవుని నుండి వచ్చిన జ్ఞానం యొక్క అన్వయింపు విశ్రాంతి భావాన్ని మరియు తృప్తి భావాన్ని ఇస్తుంది. సమాధానపరచువాని యొక్క ఈ వైఖరి వృద్ధి చెందుతున్నప్పుడు వ్యక్తిత్వంలో అతడు లేదా ఆమె సాత్వికం కలిగిన వ్యక్తిగా, సమర్థవంతమైన వ్యక్తిగా, కనికరంతో నింపబడిన వ్యక్తిగా మరియు మంచి ఫలాలు కలిగిన వ్యక్తిగా ఉంటారు. వారు వేషధారణ లేని వారైయున్నారు.

దేవుడు సమాధానపరచు దేవుడు. దేవుని కుమారులుగా ఉండటానికి క్రైస్తవులు మనుష్యుల మధ్యలో తప్పక సమాధానపరచేవారుగా ఉండాలి. ఇది మన తండ్రికి తన బిడ్డలుగా మనం చేసే సేవ. మనం గనుక మన తండ్రి పని కొరకు మరియు ప్రణాళిక కొరకు కోరిక గలవారమైతే, మనం స్వార్థపరులైయుండము. అయినా, తన మహిమలో ఆయనతో పంచుకునే దేవుని గొప్ప ప్రణాళికను మనం చూడలేకపోతే, అప్పుడు మనం శరీరంలో ఉండగానే స్వార్థపరులమవుతాం. మనం స్వార్థపూరితమైన కోరిక గలవారమవుతాం.

సాధించటానికి ఒక అవసరతతో ప్రజలందరు జన్మించారు. దేవుని గొప్ప ప్రణాళిక ఏమిటంటే ప్రజలందరూ తన రాజ్యంలో బిడ్డల వలె ఉండాలి (1 యోహాను 3:1; ప్రకటన 21:7). క్రైస్తవులమైన మనం మన జీవితాలను ఈ గురిపై దృష్టించినప్పుడు ఈ గురి వైపు ఉన్న మన అన్ని మానవ సామర్థ్యాలను పటిష్టపరచుకోగలం. దేవుని బిడ్డలుగా ఉండటం అనే దృక్పథం మనం సంఘమనే -కుటుంబ వాతావరణంలో మన గూడును కనుగొనాల్సిన అవసరతను సూచిస్తుంది. కుటుంబ దృక్పథం వ్యక్తిగత సంబంధాలను సూచిస్తుంది. అన్ని వర్గాల వారి కోసం సమాధానపరచు వైఖరిని కలిగియుండడమనేది వ్యక్తిగత సంబంధాలకు ఎల్లప్పుడూ అవసరమే.

స్వార్థపూరిత కోరికలు, అసూయతో ఉన్న కోరికలు అక్రమమునకు మరియు చెడుకు కారణాలవుతాయి. మనం సమాధానపరచే వారమైయుండాలంటే మనకు దేవుని జ్ఞానం అవసరం. ఈ లోకం విషయాల కోసం స్వార్థపరులుగా ఉండటం దేవుని జ్ఞానం కాదు. దేవుని జ్ఞానం సమాధానకరమైనది. మన జీవితాలలో దేవుని జ్ఞానాన్ని ఉపయోగించటానికి మనం ఇష్టపడక ముందు, మృతులైన వారు తిరిగి లేస్తారని పునరుత్థానమందు మనం తప్పక విశ్వాసాన్ని కలిగియుండాలి. మన పునరుత్థానం, తీర్పు తర్వాత ఉన్న మన జీవితాల కొరకైన ఆశ అనేది అంతరంగ పురుషుడైన ఆత్మ కోసం ఇప్పుడు ప్రారంభమవుతుంది. మనం దేవుని నీతికి దాసులమైయున్నాం (రోమా 6:18).

*నీతిఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును.* *యాకోబు 3:18.*

ఆయన రాజ్య పౌరులైన తన బిడ్డల కోసం ఈ సమాధానకరమైన స్వభావం అభివృద్ధి చెందేలా దేవుడు ఎలా సాధ్యపరిచాడు? మొట్టమొదటిగా తన స్వంత కుమారుల వలె ఆయన కుటుంబంలోనికి మనల్ని దత్తత తీసుకోవటానికి ఇష్టపడుచున్నాడు. ఆయన రాజ్యంలోనికి మనం జన్మించిన తర్వాత నీతి దానమును మరియు మనలో నివసించటానికి పరిశుద్ధాత్మను ఆయన అనుగ్రహించాలని ఇష్టపడుచున్నాడు. అబ్రాహాము సంతానం ద్వారా అన్యులకు ఈ రెండు కృపలు వాగ్దానం చేయబడ్డాయి (గలతీ. 3:6-9,14; హెబ్రీ. 6:13-20). మన క్రొత్త జన్మ యొక్క బాప్తిస్మ ప్రక్రియలో మన గత పాపాలను దేవుడు క్షమించాడు. యేసు రక్తం యొక్క ప్రాయశ్చిత్త బలియందు మన విశ్వాసాన్ని బట్టి మన పాపములను ఆయన క్షమించి నీతిమంతులుగా లెక్కించటం కొనసాగిస్తాడు. ఆయన వ్యక్తిత్వాన్ని మనం అభివృద్ధి చేసుకొంటుండగా ఇది జరుగుతుంది (రోమా 3:21-26). విశ్వాసం ద్వారా కృప చేత ఆయన తన బిడ్డలందరిని 100% సరియైన వారుగా లెక్కిస్తాడు (ఎఫెసీ. 2:8; 1 యోహాను 3:7). ఇది అసూయకు స్వార్థపూరిత కోరికలకు అవకాశమివ్వదు ఎందుకంటే మనమేమైయున్నామో అనేది కేవలం విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడటాన్ని బట్టి మాత్రమే మనమిప్పటి స్థితిని కలిగియున్నామని మనకు తెలుసు (1 కొరింథీ. 1:26-31; రోమా 5:18).

అయినా సరే, ఆయన రాజ్య పౌరులుగా మారక ముందు చాలా మంది క్రైస్తవులు అసూయ వైఖరులను స్వార్థపూరిత కోరికలను అభివృద్ధి చేసుకున్నారు. మనమిప్పుడు దేవునితో సమాధానాన్ని కలిగియున్నాం, సమాధానపరచువారిగా ఉండే వైఖరిని మనం తిరిగి నేర్చుకోగలం. ఈ తిరిగి నేర్చుకునే ప్రక్రియ ఆత్మీయ అభివృద్ధి అని లేదా పవిత్రపరచబడటం అని పిలువబడుతుంది. క్రీస్తునందు మన ఆత్మీయ అభివృద్ధి కోసం దేవుడు ఒక వాతావరణాన్ని అనుగ్రహించాడు (ఎఫెసీ. 1:3-14). దేవుని చేత దత్తత తీసుకోబడిన పిల్లలుగా మన ఆత్మీయ అభివృద్ధి మనకు “మనలో” సమాధానాన్ని వృద్ధి చేస్తుంది. దానిలో నుండే మనం సమాధానపరచు వైఖరిని వృద్ధి చేసుకోగలం.

సమాధానపరచేవారిగా ఉండటం వలన కలిగే ప్రత్యేకమైన బహుమానం యేసుక్రీస్తు చేత వాగ్దానం చేయబడింది ఏమిటంటే -మనం దేవుని కుమారుల మనబడుదుము. గమనించండి, దేవుని కుమారులుగా “మారుదురు” అని ఆయన చెప్పలేదు. మనం ఆయన కుటుంబంలోనికి

జన్మించినప్పుడే మనం దేవుని కుమారులుగా మార్చబడ్డాము. అయిననూ, ఆ సమయంలో, మనం సమాధానపరచు వైఖరిని కలిగియుండలేదు మరియు మన ప్రవర్తనను బట్టి ఆయన కుమారులమని పిలువబడలేదు. మన తండ్రిని పోలియుండలేదు; అయిననూ, మనము ఆయనను ప్రేమించాము మరియు ఆయనలో విశ్వాసాన్ని కలిగియున్నాం. విశ్వాసం యొక్క ఉద్రేకాలు మరియు ప్రేమ యొక్క ఉద్రేకాలు బలపరచబడుచుండగా మనం యేసు వలె ఆలోచించటం, పని చేయటం మరియు భావించటం ప్రారంభించాము. దీనిని బట్టి యేసుక్రీస్తు మరియు మనం దేవుని కుటుంబంలో ఒక భాగమని ఇతరులకు చెప్పడానికి యేసుక్రీస్తు సంతోషంగా ఉన్నాడు (హెబ్రీ. 2:11-13).

దేవుని కుమారులుగా మారిన తర్వాత మన ఆంతరంగిక గుర్తింపును తన కుమారులుగా, కుమార్తెలుగా బలపరచటానికి తన పరిశుద్ధాత్మను ఆయన మనకిచ్చాడు (రోమా 8:16; 2 కొరింథీ. 6:18; గలతీ. 4:4-7). ఆయన మనకు చూపిన ప్రేమను బట్టి, ఆయన పట్ల మనం కలిగియున్న ప్రేమను బట్టి ఆయన వలె మనం కూడా ఆలోచించటానికి, క్రియ జరిగించటానికి మరియు భావించటానికి మనం ధైర్యాన్ని, విశ్వాసాన్ని కలిగియున్నాం. ఆయన బిడ్డలుగా మనం మారక మునుపు మనం కలిగియున్న చెడ్డ వైఖరులను ఆయన వైఖరుల వలె మార్చటానికి సాధ్యపడే స్థితి ఒకటి ఉంది. యేసుక్రీస్తు యొక్క రాజ్యంలో ఆయన మనకిచ్చే ఆరోగ్యకరమైన మానసిక వాతావరణమే వాటిని మార్చగలుగు స్థితి. ఆయన పోలికలోకి మనం అభివృద్ధి అగుచుండగా మనం అంతరంగంలో సమాధానాన్ని కలిగి సమాధాన పరచేవారంగా మారతాం.

యూదులు తనను దేవుని కుమారునిగా గుర్తించటానికి యేసు మూడు సంవత్సరాలకు పైగా శ్రమపడ్డాడు. చాలా మంది యూదులు గుర్తించలేదు మరియు ఇప్పటికీ ఇంకా గుర్తించలేదు. "మీరు నన్నైనను నా తండ్రినైనను ఎరుగరు; నన్ను ఎరిగియుంటిరా నా తండ్రిని కూడ ఎరిగి యుందురని"(యోహాను 8:19) వారి సమస్యను ఎత్తి చూపాడు. తర్వాత వారితో యేసు అన్నాడు, "మీరు మనుష్యకుమారుని పైకెత్తినప్పుడు నేనే ఆయనననియు.. మీరు గ్రహించెదరు" యోహాను 8:28. పెంతెకొస్తు దినమున నజరేయుడైన యేసును క్రీస్తుగా మూడువేల మంది గుర్తించారు (అపొ. కార్య. 2:41). ఆయన చేసిన కార్యాలను బట్టి చివరిగా వారు ఆయన్ని దేవుని కుమారుడని పిలిచారు (యోహాను 10:38).

యేసు సమాధానపరచు వైఖరితో నీతిని సాధకం చేసాడు. కొంత మంది ఆయనలో దేవుడ్ని చూసి ఆయనను దేవుని కుమారుడని పిలిచారు (యోహాను 9:35-38; 11:27). ఒక క్రైస్తవ సమాధానపరిచే స్వభావంలో ప్రజలు దేవుని జ్ఞానాన్ని గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు వారు మనల్ని దేవుని కుమారులని పిలుస్తారు. మనం సమాధానపరచు వైఖరిని వృద్ధి చేసుకొనుచుండగా ఆయన కుమారులుగా మనల్ని పిలుస్తున్నందుకై దేవుడ్ని మనం అభినందించగలం.

కాబట్టి, సమాధానపరచువారంగా మనం ఉండటానికి దేవుని వాగ్దానాలయందు గట్టి విశ్వాసాన్ని మనం కలిగియుండాలి. ఇది భూసంబంధ విషయాల కొరకు స్వార్థపరులుగా మారకుండా మనల్ని కాపాడుతుంది. జగడానికి కారణమయ్యే విషయంలో మనకెలాంటి కోరికలు లేవని మనం భావిస్తే సమాధానపరచువారంగా క్రైస్తవులైన మనం ఇతర ప్రజలకు ఎంతో సహాయంగా ఉంటాము. కొన్ని సార్లు ఒక ఆటలో ఎంపైరు ఒక ప్రక్క వారికే అనుకూలంగా ఉన్నట్లు కన్పిస్తాడు. ఆ రెండు జట్టుల్లో ఒక జట్టువారు ఆ ఎంపైరు వేరే జట్టు వారికి సానుకూలతగా ఉన్నాడని భావిస్తే, అక్కడ ఎంత గొడవ జరుగుతుందో మనం ఊహించగలము. రెండు వర్గాల వారు తీవ్రమైన అసమ్మతిని కల్గియున్నప్పుడు వారి పరిస్థతిని చక్కదిద్దమని ఒక మధ్యవర్తిని వారు అడుగుతారు. అతనికి ఏ ఒక్కరి వర్గం వైపు పక్షపాత ధోరణి లేకపోతే అతడు ఖచ్చితంగా వారి మధ్యలో సమాధానాన్ని తీసుకువస్తాడు.

ఈ లోకంలో మనమెలా సమాధానపరిచే వారుగా ఉంటాము? మనం ఒక బేధాభిప్రాయాన్ని ఎదుర్కొన్నప్పుడు రెండు వర్గాల వారి పట్ల ఒకే హృదయాన్ని మనం కలిగియున్నామో లేదో తెలుసుకోవటానికి ప్రజలు ఇష్టపడతారు. ఈ లోకంలో మనం ఘనత కోసం పేరు కోసం ఆశగలవారమైతే, మనకు వీటిని ఇవ్వగలిగే వర్గం వైపు మనం అనుకూలతతో వ్యవహరిస్తాం. ఇట్టి సమస్యతో ఉంటే మనం ప్రజల కొరకు ఏ మాత్రం సమాధానపరచువారంగా ఉండలేము. మనం దేవుని కుమారులుగా తెలుపబడము. సమాధానపరచువారు దేవుని యొక్క సంతోషకరమైన కుమారులు. వారితో పాటు మనం కూడా చేరతాం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. దగ్గరలో ఉన్న భవిష్యత్తులో తన శిష్యులు అనేక శ్రమలను ఎదుర్కోవాలని యేసుకు తెలిసినప్పటికి "శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను" అని ఆయన వారికి ఎందుకు చెప్పగలిగాడు?
2. ఒక వ్యక్తి సమాధానాన్ని సవాలు చేసే పోరాటంలో మూడు రకాలు ఏమిటి?
3. ఒక క్రైస్తవునిలో ఆంతరంగిక పోరాటానికి కారణమయ్యేది ఏమిటి?
4. అసూయ కలిగి స్వార్థపూరిత ఆశలు కలిగియుండే వ్యక్తి పొందే ఫలితం ఏమిటి?
5. యాకోబు 3:17, 18. వివరించండి.
6. యేసు భూమి మీద ఉన్నప్పుడు ఒకదానిని సంపూర్తి చేయటానికి ఆయన శ్రమపడ్డాడు. అది ఏమిటి?

7. సమాధానపరచు వారందరిలో యేసు గొప్పవానిగా ఎందుకు అర్హత పొందాడు?

8. సమాధానపరచు వైఖరిని వృద్ధి చేసుకోవడానికి తన బిడ్డల కోసం ఆయన దానిని ఎలా సాధ్యపరిచాడు?

9. దేవుని కుమారునిగా మారటానికి మరియు దేవుని కుమారునిగా అనబడటానికి మధ్య తేడా ఏమిటి?

10. యేసు, దేవుని కుమారుడని కొంతమంది యూదులు ఎప్పుడు తెలుసుకున్నారు?